ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న రమేష్

బోడుప్పల్: బోడుప్పల్ మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ రమేష్ ఓ ఎంబీబీఎస్ విద్యార్థికి చదువు నిమిత్తం రూ. 50వేలు గురువారం ఆర్థిక సహాయం చేశారు. మేడిపల్లి వివేకానందనగర్ కాలనీలో నివసించే గుమ్మడి వెంకటయ్య కుమారుడు విశాల్ కలకత్తాలోని ఈఎస్ఐ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. విశాల్ చదువుకునేందుకు ఆర్థిక స్తోమత సరిగ్గా లేకపోవడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న బొమ్మక్ రమేష్ గత నాలుగు సంవత్సరాలుగా తనకు తోచిన ఆర్థిక సహాయం చేస్తున్నాడు.

బీజేపీ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా స్వర్ణలత



గౌతంనగర్: భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా గౌతంనగర్‌కు చెందిన కే.స్వర్ణలత నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

కాంగ్రెస్ నేతల పాదయాత్ర



మల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి నాచారంలో పాదయాత్ర చేపట్టారు. నాచారం చౌరస్తా నుంచి బాబానగర్, హనుమాన్‌నగర్, ఎర్రకుంట, నాచారం ఓల్డ్ విలేజ్, శ్రీరామ్‌నగర్ కాలనీ, అంబేద్కరనగర్, ఎరుకుల బస్తీలో పాదయాత్ర కొనసాగింది.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపించాలి



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న గోపాల్‌గౌడ్.

మల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. నాచారం రాఘవేంద్రనగర్‌లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఎంత మంది వచ్చినా ఈటల రాజేందర్ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, పద్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.

జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

రామంతాపూర్ : శ్రీనగర్ కాలనీ భరత్‌నగర్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు కార్యకర్తలు నేతలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికే ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రచారం నిర్వహించారు.

మల్లాపూర్: పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలపు కొరకు మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం మల్లాపూర్ బ్యాంక్‌కాలనీ, బాబానగర్, చాణ్యక పురి కాలనీ, గోకుల్ నగర్, భవానీనగర్, మ్లేపవర్ పార్క్, జనప్రియ టౌన్‌షిప్,గ్రీన్ హీల్స్ కాలనీలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రచారం చేపట్టారు.

రాగిడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మల్లాపూర్: రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ బూత్ కమీటి సభ్యులకు సూచించారు. గురువారం నాచారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 300 బూత్ కమీటి సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం ముమ్మరం చేయాలన్నారు.



మాట్లాడుతున్న సాయిజెన్‌శేఖర్

చిలుకానగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం...

ఉప్పల్ : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై ఓటర్లకు అవగాహన కల్పించారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఈటలను గెలిపించాలి

మల్లాపూర్: మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటల రాజేందర్‌ను గెలించాలని బీజేపీ నేతలు గురువారం మల్లాపూర్ న్యూభవానీనగర్, భవనీనగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సబితా, నిర్మల, రాధికా తది తరులు పాల్గొన్నారు.

గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు గురువారం ఏకలవ్యనగర్‌లో తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరహరితేజ, లక్ష్మణ్, గణేష్‌యాదవ్, మంజుల, స్వర్ణలత, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడలో ఫాస్ట్రాక్ నూతన స్టోర్ ప్రారంభం

హబ్సిగూడ: భారతదేశపు ఐకానిక్ యూత్ బ్రాండ్ ఫాస్ట్రాక్ హబ్సిగూడలోని నూతన స్టోర్‌ను గురువారం టైటాన్ కంపెనీ లిమిటెడ్ వాచెస్, వేరబుల్స్ సీఈవో సుపర్ణ మిత్ర, టైటాన్ కంపెనీ లిమిటెడ్ రీజనల్ బిజినెస్ హెడ్ సౌత్ రీజియన్ అజయ్ ద్వివేదిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుపర్ణ మిత్ర మాట్లాడుతూ.. టైటాన్‌కు హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాధాన్యత, ఫాస్టాక్ స్మార్ట్, ప్రముఖ ఫ్యాషన్ టెక్ స్మార్ట్‌వాచ్ బ్రాండ్, ఆధునిక వినియోగదారుల అవసరాలను ఆవిష్కరిస్తూనే ఉందన్నారు. కార్యక్రమంలో స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మర్రి శ్రీనివాసరావుకు డాక్టరేట్

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీకి చెందిన మర్రి శ్రీనివాసరావు డాక్టరేట్ అందుకున్నారు. హైబ్రిడ్ మెటల్ మ్యాట్రిక్స్ మిశ్రమాల యాంత్రిక, ట్రిబాలజికల్ ప్రవర్తనపై పరిశోధనలు చేసి పత్రాలు సమర్పించినందుకు గాను ఆంధ్ర యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి. ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆయనకు డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు.



డాక్టరేట్‌ను అందుకున్న మర్రి శ్రీనివాసరావు..

ఐదు నెలల్లోనే తెలంగాణ పదేళ్లు వెనుకబడింది

కుషాయిగూడ: కేవలం ఐదు నెలల్లో తెలంగాణ అభివృద్ధి పదేళ్లు వెనుకపడిందని, తెలంగాణ పునఃనిర్మాణం జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చర్లపల్లి డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి మాట్లాడుతూ ఆచరణకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేతుల్లో తెలంగాణ బందీగా మారిందన్నారు.

సీపీఐ నేతల ప్రచారం

మల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా గురువారం సీపీఐ నేతలు నాచారంలోని హెచ్‌ఎంటీనగర్, బాపూజీనగర్,కాలనీలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ధర్మేంద్ర, సత్యప్రసాద్, కృపాకర్, రాంబాబు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

అల్వాల్: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేయనున్న పోలింగ్ బూత్‌ను గురువారం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ రామేశ్వర్ సింగ్ పరిశీలించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్, ఎస్ఐ అంబికాగౌడ్, అల్వాల్ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, ఆర్ఐ స్వామి, సర్వేయర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్

నాగోలు: నిరంతరం ప్రజల్లో ఉండే తనను ఎంపీగా గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి మల్కాజిగిరి గళాన్ని పార్లమెంట్‌లో వినిపిస్తానని స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. గురువారం ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం, చంపాపేట, కర్మన్‌ఘాట్, ఉప్పల్, మేడిపల్లి, మల్కాజిగిరి, కాప్రాతో వివిధ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కష్టాలు తెలిసిన తనను ప్రజలు ఆదరించాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేసే వ్యక్తిగా ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో నివాసం ఉండే నేను ఇక్కడి సమస్యలపై సమర్థవంతంగా పరిష్కరించగల సామర్థ్యం కలిగి ఉన్నానని తెలిపారు.ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీ వాసులు పెద్దఎత్తన సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు దుడ్డు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వానాథం, కైలస్, రజిని, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు సుభాష్ నాయక్



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పోగుల నర్సింహారెడ్డి

అల్వాల్: కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ నాయకులు గౌతంనగర్ డివిజన్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మల్కాజిగిరి బి–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

మేడిపల్లి: దేశ సమగ్రతకు, అభివృద్ధికి పాటు పడే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరముందని 2వ డివిజన్ కార్పొరేటర్ శుభాష్ నాయక్ అన్నారు.అనంతరం 2వ డివిజన్‌లో గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శుభాష్ నాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారని,త్వరలో జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ని పీర్జాదిగూడ మున్సిపల్‌లోభారీ మెజారిటీని తీసుకొచ్చి గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. దరణికాలనీ అధ్యక్షుడు ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నర్సిహారెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకు ప్రచారం

మేడిపల్లి : మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని పీర్జాదిగూడ డిప్యూటిమేయర్ కుర్రశివకుమార్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు నగరంలోని 17వ డివిజన్‌లో గురువారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం వారు మాట్లాడుతూ..మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పట్నం సునితా మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సి అవసరం ఉందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. 21వ డివిజన్ పరిధిలోని బాలాజీ హిల్స్ ఫేస్ 3లో గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలే పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా టీజేఎస్ నేతల ప్రచారం

అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ తెలంగాణ జన సమితి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ ఆధ్వర్యంలో గురువారం అల్వాల్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్, రవికుమార్, ఓంకార్, వెంకట్రావు, సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.